జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 14 | జూన్ | 2025 • పేజీలు : 4

## పీహెచ్ సిలో వైద్యుల విధుల బాధ్యత మెడికల్ ఆఫీసర్లదే

- **ఐటీడీఏ పీవో రాహుల్**



**భద్రాచలం, జూన్ 13(ప్రజాజ్యోతి ):** ఏజెన్సీ ఆదివాసీ మారుమూల గిరిజన గ్రామాల్లోని పీహెచ్సీల్లో పనిచేసే వైద్యులు రోగులకు అందించే వైద్యసేవలపై ఆరా తీసి విధుల్లో బాధ్యతగా వ్యవహ రిస్తున్నారా లేదా అనేది చూడాల్సిన పూర్తి బాధ్యత మెడికల్ ఆఫీస ర్లదేనని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏజెన్సీలో 29 ప్రాథమిక కేంద్రాల మెడికల్ ఆఫీసర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో నివసించే గిరిజన కుటుంబాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించేలా వైద్యసిబ్బందిని అప్రమత్తం చేసి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని, గర్భిణుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు

మిగతా 2 లో...




### ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా

# తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

- **గ్రామాల్లో డ్రాప్- అవుట్ విద్యార్థుల వివరాలు సేకరణ**
- **ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**టేకులపల్లి,జూన్13,ప్రజాజ్యోతి:** మండలంలోని బర్లగూడెం గ్రామపంచాయతీలోని ప్రభుత్వ పాఠశాల ను శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మికంగా తనిఖీ చేసి,గత సంవత్సర కాలంతో పాటుగా ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య ఉపా ధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో గల డ్రాప్ _ అవుట్ విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు,స్థానిక కాంగ్రెస్పార్టీనేతలకు సూచించారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతంతరం కాలినడకన తిరుగుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్,అంజి,కుమార్,శేఖర్, రాములు, జగపతి, కిషోర్,రావూరి సతీష్,రేఖా శివాజీ పాల్గొన్నారు.

### రోడ్డు పైనే నీరు

# బాగు చేసే వారేరి..?

**టేకులపల్లి,జూన్13,ప్రజాజ్యోతి :** మండలంలోని హరిజనవాడ ప్రధాన రోడ్డు పైనే నీరు బాగు చేసే వారేరి..?రోడ్డు పైనే నీరు నిలిచిపోయి ఉండడంవల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు. అందులో వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున దోమలు పెరిగి రోగాల బారిన పడతామనే భయంతో బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. ప్రతి సంవత్సరం వర్షం పడితే ఒక చెరువుల తలపిస్తుందని హరి జనవాడ ప్రజలు తెలుపుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఓట్ల సమయంలో మాత్రమే హరిజనవాడ గుర్తుకొస్తుందని ప్రజలు ఆరో పిస్తున్నారు. హరిజనవాడ ఇబ్బందుల్లో ఉన్న ఏ అధికారి ఏ ప్రజాప్రతినిధి ఇటు కన్నెత్తి కూడా చూడరని వారు ఆరోపించారు. ఎన్నికల ముందు వర్షాకాలం మా హరిజనవాడలో తిరగండి ఒక్కసారి మా ఇబ్బందులు మీకు తెలుస్తాయి మా బాధలు మీకు తెలుస్తాయి హరిజనవాడ ప్రజలు తెలుపుతున్నారు. ప్రజా ప్రతినిధులు త్వరగా చొరవ చూపించి అధి కారులచే మాకు కలిగినటి ఇబ్బందిని తొలగించాలని గ్రామ ప్రజలు వాపోతున్నారు.



## హత్య కేసు నిందితుల అరెస్టు, రిమాండ్




**భద్రాచలం, జూన్ 13 ప్రజాజ్యోతి:** భద్రాచలంలోని ఏఎస్ఆర్ కాలనీలో ఈనెల 7న కనితి సతీష్ అనే వ్యక్తిని హత్య చేసిన కేసుకు సంబంధించి నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ విలేకరులకు వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన గుంజ సాయిరాంను 9వ తేదీన అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. మిగిలిన నిందితుల కోసం గాలించగా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మార్గం

మిగతా 2 లో...


## పాల్వంచ లో దొంగల ముఠా హల్చల్

- **తీవ్ర భయాందోళనలో రాహుల్ గాంధీ నగర్ ప్రజలు**

**పాల్వంచ(రూరల్ ), జూన్ 13,ప్రజా జ్యోతి:**పాల్వంచ లో దొంగల ముఠా హల్చల్ వివరాలులోకి వెళ్తే స్థానిక పాల్వంచ మండలం రాహుల్ గాంధీ నగర్ లో రాత్రి పూట దొంగల ముఠా వాసు చికెన్ షాప్ లో చొరబడి,షాప్ లో

మిగతా 2 లో...







## పీహెచ్ సి లో వైద్యుల విధుల బాధ్యత మెడికల్ ఆఫీసర్లదే

(మొదటి పేజీ తరువాయి...)

తీసుకోవాలని, అందుకు ఆశాలు, ఏఎన్ఎం సమన్వయంతో గర్భిణులకు ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు నిర్వహించి పీహెచ్సీల్లో సుఖప్రసవాలు చేసుకునేలా చూడాలన్నారు. ప్రయివేటు ఆసుపత్రులకు మాత్రం ఎవరినీ వెళ్లనీయకుండా చూడాలని, దీనికి వైద్యులదే పూర్తి బాధ్యత అన్నారు. ప్రతి అంశాన్ని రిజిస్టర్ లో నమోదు చేసి పీహెచ్సీల్లో ఉన్న బోర్డుపై నోట్ చేయాలని, ఇప్పుడు వచ్చే మూడు నెలలు వైద్యులు, సిబ్బంది 24 గంటలూ పీహెచ్సీల్లో అందుబాటులో ఉండాలని, రోగులకు సరిపడా మందులు పీహెచ్సీల్లో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో ఎక్కువశాతం చర్ల, దుమ్ముగూడెం, సింగరేణి, కారేపల్లి మండలాల్లో దోమల ప్రభావం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అందుకు సంబంధిత ఏఎన్ఎం, ఆశాలు, సూపర్వైజర్లు పంచాయతీ సహకారం తీసుకుని ఇంటింటికి వెళ్లి శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలతో దోమలమందు పిచికారీ చేయించాలని, గ్రామాల్లో, డ్రైనేజీల్లో నీటినిల్వలు లేకుండా శుభ్రం చేయించాలని, పంచాయతీ సిబ్బంది సహకరించకపోతే ఎంపీడీవో, డిప్యూటీ డీఎంహెచ్వోలకు తెలియచేయాలన్నారు. గ్రామాల్లో డెంగ్యూ నిర్ధారణ కేసులు నమోదైతే గ్రామంలో పూర్తిస్థాయి శానిటేషన్ చేయాలని, రోగులకు ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించాలన్నారు. ప్రసవాల కోసం వచ్చే మహిళల పట్ల ఏరియా ఆసుపత్రి సిబ్బంది జాగ్రత్తలు తీసుకుని ప్రత్యేక వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్వి చైతన్య, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ, వైద్యులు జయలక్ష్మి, మధువరన్, పుల్లారెడ్డి, తేజశ్రీ, పీహెచ్సీల మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసు నిందితుల అరెస్టు, రిమాండ్

(మొదటి పేజీ తరువాయి...)

మొహినుద్దీన్ నజీర్, చల్లా అజయ్, మోతుకురి సాయి, భద్రాచలానికి చెందిన మోటుపల్లి కామేష్, వల్లెపు సాంబ, వల్లెపు దుర్గా ప్రసాద్, గోళ్ళ గణేష్, చెంచాలపు రాహుల్ తేజ, గుంజా వెంకటేష్, ఎటపాక మండలం చిన్నంపేట కి చెందిన గుంజా గోపి చంద్, గుండి రాకేష్, బానోత్ మధులను పట్టుకుని కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని వారికోసం గాలిస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్ఐలు స్వప్న, రామకృష్ణ, శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ లో దొంగల ముఠా హల్చల్

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్న నగదు,సీసీ కెమెరా లు హార్డ్ డిస్క్ లు,మొబైల్ చార్జర్ లు విలువైన వస్తువులను దొంగల ముఠా ఎత్తుకెళ్లారు.అందులో భాగంగా వాసు చికెన్ షాప్ ను దుండగులు ధ్వసం చేసి పారిపోయారు.గతం లో ఇదే రాహుల్ గాంధీ నగర్ లో అనేక సార్లు దొంగలు ముఠా ఒక ఆటో,ద్విచక్ర వాహనలు చోరీ కు పాల్పడిన పట్టించుకోలేదు.ఈ దొంగల ముఠా నుండి మమల్ని ఎవరు కాపాడుతారు అని తీవ్ర భయానికానికి గురిచూస్తుంది.ఈ సంఘటన అని రాహుల్ గాంధీ నగర్ వాసులు తెలియపరిచారు.జిల్లా పోలీస్ యాత్రంగం పాల్వంచ ప్రజలను ఈ దొంగల ముఠా నుండి కాపాడాలని,భద్రాద్రి జిల్లా ప్రజలను దొంగల ముఠా నుండి కాపాడాలని కోరుకుంటున్నారు.

## మార్కెట్ కు అధిక ఆదాయం వచ్చేలా కృషి చేయాలి



**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:** ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కు అధిక ఆదాయం వచ్చేలా పాలకవర్గం, సిబ్బంది కృషి చేయాలని మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు కోరారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డ్ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహ కరించాలన్నారు. రైతులు పండించిన పంటలను నేరుగా వ్యవసాయ మార్కెట్ లోనే అమ్మకాలు జరపాలని సూచించారు. అనంతరం మార్కెట్ సెక్రటరీ ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను పాలకవర్గం ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రేడ్ 3 సెక్రటరీ నరేష్ కుమార్, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో నాణ్యమైన విద్య

- విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు
- పేద విద్యార్థులకు ఉచిత విద్య






**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:** ఏజెన్సీ ప్రాంతానికి కేంద్రమైన ఇల్లందు లో మార్గదర్శిని స్కూల్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని 14వ నెంబర్ బస్తీలో గల మార్గదర్శిని హై స్కూల్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి విద్య బోధనతో వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ఫీజులు కట్టలేని పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడం సంతోషకరమన్నారు. మార్గదర్శిని పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవడమే ఈ పాఠశాల విద్య బోధనకు నిదర్శనమని తెలిపారు. మార్గదర్శిని పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉండడం గర్వకారణమన్నారు. మార్గదర్శిని పాఠశాలలో విద్యతో పాటు సత్ప్రవర్తన, పెద్దలను గౌరవించడం వంటివి నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ముందుగా పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్గదర్శిని పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబులకు గురువులైన బొగ్గారపు రామయ్య, సుంకర బోయిన సత్య నారాయణ లను ఎమ్మెల్యే, యాజమాన్యం శాలువా, పూలమాలలు, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, యాదగిరి రాంబాబు, కొంగర బ్రహ్మం, దమ్మాలపాటి నాగేంద్రబాబు, కృష్ణార్జున రావు, టెస్మా రాష్ట్ర నాయకుడు తుమ్మలపల్లి ప్రసాద్, టెస్మా డివిజన్ అధ్యక్షుడు వెంకటస్వామి, హైదరాబాద్ ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డా. సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు ముందస్తు చర్యలు



**టేకులపల్లి,జూన్ 13, ప్రజాజ్యోతి :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఆదేశానుసారం మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బిసి బాలుర ఆశ్రమ పాఠశాల,కస్తూరి బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల,పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్, బీసీ బాలుర హాస్టల్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, కోయగూడెం ఆశ్రమ పాఠశాల,గంగారం ఆశ్రమ పాఠశాలల్లో ,గొత్తి కోయ గుంపులు ఉన్న సిద్ధారం ,మోట్లగూడెం,నాగారపుజోగు గ్రామాలలో మలేరియా నివారణకు తీసుకునే ముందస్తు చర్యలలో భాగంగా గృహము లోపల పిచికారి చేసే ఆల్ఫా సైఫిర్ మిత్రిన్ అనే మందును పిచికారి చేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,దోమ పుట్టకుండా,కుట్టకుండా, సీజనల్ వ్యాధులపై, మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ సత్యం,సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ ,నాగు బండి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది స్వప్న, సులోచన ,మానస ,అరుణ కుమారి స్రవంతి, ధనసరి రాంబాబు, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంగన్వాడీ బడి బాట






**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:** పట్టణంలోని 7వ వార్డులో శుక్రవారం అంగన్వాడీ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వార్డు కౌన్సిలర్ సామల మాదవి, సూపర్వైజర్ ధనలక్ష్మి లు మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. 14 నుంచి 18 సంవత్సరాలు నిండిన పిల్లలకు చిక్కి పంపిణి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరిత, రేణుక, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన... ఎమ్మెల్యే కోరం





**టేకులపల్లి, జూన్ 13,ప్రజాజ్యోతి:** మండలంలోని బర్లగూడెం గ్రామ పంచాయతీ నుంచి మొట్లగూడెం వరకు 10 లక్షల 98వేల రూపాయలతో చేపట్టిన గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై, రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలకు అనుగుణంగా ఉండే విధంగా అంతర్గత రహదారుల నిర్మాణం కోసం,గ్రావెల్,బీ.టీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించామని వారు అన్నారు.పూర్తి నాణ్యతతో సకాలంలో రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పీ.ఆర్ ఏ.ఈ నవీన్,బోడు ఎస్.ఐ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్, క్రాంతు,ప్రవీణ్, అంజి, శేఖర్,రాములు,జగపతి,కిషోర్,ఆరేళ్ల కుమార్,రమేష్,రావూరి సతీష్,రేఖా శివాజీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్,రోటరీ అధ్యక్షురాలు కమల రాజశేఖర్,వరలక్ష్మి ని సన్మానించిన మున్నూరు కాపు సంఘం



**భద్రాచలం టౌన్ జూన్ 13(ప్రజాజ్యోతి):** భద్రాచలం లయన్స్ క్లబ్ నూతన కమిటీ 25-26 సంవత్సరానికి గాను 32వ అధ్యక్ష,కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేసిన లయన్స్ క్లబ్ తొలి అధ్యక్షులుగా కమల రాజశేఖర్,రోటరీ క్లబ్ అధ్యక్షులు వరలక్ష్మి ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లాల ప్రసాదరావు, సభ్యులు శుక్రవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పిన్నింటి కమల రాజశేఖర్ తొలి అధ్యక్షులుగా ఎన్నిక కావడం మున్నూరు కాపు సంఘానికి గర్వకారణమని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కమల రాజశేఖర్ మంచి మంచి కార్యక్రమాలు చేపట్టి లైన్స్ క్లబ్ కి, మున్నూరు కాపు సంఘానికి మంచి పేరు తీసుకువస్తారు అనడంలో ఎలాంటి సయోక్తి లేదని అన్నారు. ఇప్పటికే డాక్టర్ పెన్నింటి రాజశేఖర్ పలు సేవా కార్యక్రమాలు తమవంతుగా సేవ చేస్తూనే ఉన్నారు. నిరుపేద విద్యార్థులకు పేదలకు, చిన్నారులకు తమ వంతుగా సేవ చేస్తూ వస్తున్నారు తెలిపారు. వరలక్ష్మి కూడా సేవ కార్యక్రమాలలో ముందుండటం తండ్రి సతీష్ పాల్ రాజ్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎందరో గిరిజన ప్రజల ,పేదలకు, సేవలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తమ్మల వెంకటేశ్వరరావు( టివి )మహేష్, హనుమంతరావు, సత్యనారాయణ, నరసయ్య , సుంకు సత్యనారాయణ, అశోక్,నకుల్ ,తారక్,మహేష్ గోపాలకృష్ణ, వరాల వేణు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుడు మృతి



**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా గెస్ట్ హౌస్ లో వంట మనిషిగా పనిచేస్తున్న కార్మికుడు పిల్లి శ్రీనివాస్ (61) శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 16న శ్రీనివాస్ కుమార్తె వివాహం ఉండడంతో బంధువులకు పత్రికలను ఇచ్చి ఇల్లెందుకు వస్తున్న క్రమంలో మండలంలోని అందుగుల బోడు గ్రామం వద్ద వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. మృతుడికి భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**టేకులపల్లి,జూన్13, ప్రజాజ్యోతి:** టేకులపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు టేకులపల్లి ఏఈ దేవా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేయనుండడంతో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకూ సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సాముహిక అక్షరాభ్యాసం






**బూర్గంపహాడ్,జూన్13(ప్రజా జ్యోతి) :**బూర్గంపాడు మండలం పోలవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉమా ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యారంభాన్ని పురస్కరించుకుని చిన్నారుల జీవితంలో తొలి అక్షరానికి పునాది వేస్తూ, పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా మాట్లాడుతూ పిల్లల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడమే మా లక్ష్యమని, చదువుతో పాటు విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపీపీసి చైర్ పర్సన్ చిలకమ్మ, ఉపాధ్యాయురాలు శిరీష, అంగన్వాడి టీచర్ సుశీల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం



**టేకులపల్లి,జూన్ 13,ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్ సెక్టర్లో సులానగర్ -1,2 సెంటర్స్ లో బొమ్మనపల్లి సెక్టార్ మంగ్య తండా కొత్త తండా 1 అంగన్వాడి కేంద్రాలలో సర్కిల్ సూపర్వైజర్ బి.నిర్మల ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అలాగే అమ్మ కి అంగన్వాడి సెంటర్లో నిర్వహించే కార్యక్రమాలు ఆరోగ్యము విద్య ప్రీస్కూల్ ప్రణాళికపై గురించి అవగాహన కల్పించారు.ఐదు సంవత్సరంలో నిండిన పిల్లలందరికీ గ్రాడ్యుయేషన్ డే జరిపి స్కూల్లో జాయిన్ చేయడం జరిగినది అంగన్వాడి సెంటర్లో ఎగ్ బిర్యానీ తయారుచేసి పిల్లలందరికీ పెట్టడం జరిగినది ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్. పద్మ మంగతాయి. ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## 6 లీటర్ల నాటు సారా పట్టివేత

- **చంద్రు తండా శివారులో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారుల మెరుపు దాడి**




**టేకులపల్లి,జూన్13, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ టేకులపల్లి మండలంలోని చంద్రుతండ శివారులో మెరుపు దాడి చేయగా ఓ వ్యక్తి వద్ద నుంచి ఆరు లీటర్ల నాటు సారా,ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్,గురవయ్య, వెంకట నారాయణ,సుమంత్, రమేష్ పాల్గొన్నారు.

## నేడే తెలుగు రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీలు

- **ముఖ్య అతిథిగా రానున్న జాను లిరి**
- **ఎమ్మెల్యే, మాజీ మున్సిపల్ చైర్మన్లు హాజరు**

**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:**నేడు ఇల్లందులోని జెకె కాలనీ సిఈఆర్ క్లబ్ లో డాన్స్ మాస్టర్స్ బాల, సాయి ల జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు, డాన్స్ మాస్టర్లు కడారి వెంకటేష్, అరుణ్ కుమార్ లు తెలిపారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ డాన్స్ పోటీలకు ఢీ విన్నర్ జాను లిరి రానున్నట్లు తెలిపారు. అదేవిదంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మడత రమ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒక షీల్డ్ ఇవ్వబడుతుందన్నారు. డాన్స్ పోటీల్లో పాల్గొన్న కళాకారులకు మధ్యాహ్న భోజన సదుపాయం ఉంటుందని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు డాన్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీనియర్ అండ్ జూనియర్ గ్రూప్స్ విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డాన్స్ పోటీల అనంతరం బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.





## విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సదుపాయం కల్పించాలి

- ఎమ్మెల్యేకు వినతి



**భద్రాచలం, జూన్ 13(ప్రజాజ్యోతి ):** 1999 నుంచి 2004 మధ్యకాలంలో విద్యుత్ సంస్థలో చేరిన ఉద్యోగులు తమకు కూడా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే, ఎంపీలకు వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. అందులో భాగంగా విద్యుత్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం(జేఏసీ) జిల్లా సభ్యులు శుక్రవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కలిసి తమకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని త్వర లోనే ప్రభుత్వం తీపికబురు అందిస్తుందని హామీ ఇచ్చారు. భద్రాచలం డీఈ జీవన్కుమార్, ఓసీ అసోసియేషన్ నుంచి ఏడీఈ వేణు, ఓప్ల మా అసోసియేషన్ తరఫున కె.రాజారావు, 1104 యూని యన్ జిల్లా అధ్యక్షుడు అశోక్, 327 యూనియన్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, సీఐటీయూ యూనియన్ ఎన్పీడీసీఎల్ సెక్రటరీ వెంకటరాజు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు ఉదయ్ తృకుమార్, ఇతర అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ



**భద్రాచలం కల్చరల్ , జూన్ 13(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన స్వర్ణాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణ మూర్తులకు బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు.కల్యాణంలో పాల్గొన్న వారికి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

- కాచి చల్లార్చిన తాగండి.. డా. రాందాస్ వినాయకపురం వైద్యాధికారి



**అశ్వారావుపేట, జూన్ 13, ప్రజాజ్యోతి:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని వినాయకపురం వైద్యాధికారి రాందాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో సిబ్బందితో కలిసి వైద్య శిబిరం నిర్వహించారు. సందర్భంగా 30 మంది గ్రామస్తులకు మలేరియా ,డెంగ్యూ పరీక్షలు నిర్వహించగానెగిటివ్ ఫలితాలు వచ్చాయని చిరు వ్యాధులకు చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాందాస్ మాట్లాడుతూ వర్షాకాలంలో సాధారణంగా ఎక్కువగా జ్వరాలు వస్తాయని, వాతావరణం పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడు వ్యాధుల నుంచి దూరంగా ఉండొచ్చన్నారు. ఆరోగ్యంగా ఎటువంటి ఇబ్బంది వచ్చిన క్షేత్ర స్థాయిలో ఉన్న ఆశా కార్యకర్తద్వారా హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంను సంప్రదించి వెంటనే ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం బూబి నాంచారి, ఎం ఎల్ హెచ్ పి కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్లు ప్రసాద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ మెయిన్స్ ఆలిండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పీవో అభినందన

**భద్రాచలం, జూన్ 13(ప్రజాజ్యోతి):** ఎస్వోఈ, సీవోఈ కిన్నెరసాని, భద్రాచలం, ఖమ్మం కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ మెయిన్స్ పరీక్షలు రాసి ఆలిండియా ర్యాంకులు సాధించి ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సంపాదించినందుకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ శుక్రవారం వారిని ప్రత్యేకంగా అభినందించారు. తన చాంబర్లో వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆయా కళాశాలల్లో 24 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ మెయిన్స్ పరీక్షలు రాయగా 16 మంది



హైదరాబాద్, వారణాసి, దన్బాద్, అలహాబాద్, జంషెడ్పూర్, అగర్తల, చిబల్పూర్ రాష్ట్రాల్లో సివిల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, పెట్రోలియం ఇంజనీరింగ్, మైనింగ్, ప్రొడెక్షన్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ కోర్సులకు ఎంపికయ్యారన్నారు. విరంతా ఉన్నతంగా చదివి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్సీవో గురుకులం అరుణకుమారి, ఎస్వోఈ కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి, సీవోఈ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, రమేష్, లెక్చరర్లు నర్సింహారావు, శ్రీనివాసచారి, సత్యనారాయణ, రమేష్, హరీష్, కేశవరావులు పాల్గొన్నారు.

## యజమానులా పట్టాలు కట్టే కూలీలా

- ఆదివాసీ ప్రజలు ర్యాంపులలో పట్టాలు కట్టే కూలీలుగా ఉండిపోవాలా...?
- చెమటోడ్చి సంపాదిస్తే అదేదో ఫ్రీగా వచ్చినట్లు చిత్రీకరించడం ఏంటి...?
- జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ చర్ల మండలంలోని ఇసుక ర్యాంపులలో పర్యటించాలి.
- గోదారమ్మ సాక్షిగా సమాధి అవుతున్న ఆదివాసీ చట్టాలను కాపాడాలి.
- ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు



**చర్ల, జూన్13, ప్రజాజ్యోతి:** ఆదివాసీ ప్రజలు ఇసుక లారీలకు పట్టాలు కట్టి కోట్లు కూడబెడుతున్నారని ఇక జీవితాంతం అదే పని చేసుకుంటే కోట్లు సంపాదించొచ్చనే విధంగా కొందరు ప్రచారం చెయ్యడం అత్యంత దౌర్భాగ్యమని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఓ వైపు ఇసుక ర్యాంప్ ల పేరిట ఆదివాసీ చట్టాలను భూ స్థాపితం చేశారని, కనీసం ఏ ఒక్క ఇసుక ర్యాంపుకైనా పెసా గ్రామసభ నిర్వహించారా అని ప్రకటన ద్వారా రైజింగ్ కాంట్రాక్టర్లను ప్రశ్నించారు. ఇది సాధారణ విషయమేమీ కాదని ఆదివాసీ ప్రజలు ఇది గ్రహించాలని కోరారు. ఈ విషయాన్ని ఏ పేపర్, ఏ టీవీ చానల్ ప్రచారం చెయ్యవని ఎందుకంటే ఇది ఆదివాసీ ప్రజల సమస్యని పేర్కొన్నారు. తాత్కాలిక తాయిలాల కోసం ఆశపడి రైజింగ్ కాంట్రాక్టర్లకు తొత్తులుగా మారితే ఏజెన్సీలో మన బ్రతుకే ప్రశ్నార్థకంగా మారుతోందని ఇది ఆదివాసీ పౌరులు అర్థం చేసుకోవాలని ప్రకటన ద్వారా ఆదివాసీలను కోరారు. గడిచిన 5 సంవత్సరాలుగా ఏజెన్సీ చట్టాలు క్రమక్రమంగా పట్టుకోల్పోతున్నాయని ఇది మనం అప్రమత్తంగా ఉండాల్సిన సమయమని పేర్కొన్నారు. ఎస్టీ నియోజకవర్గమని మనం ఏరికోరి ఆదివాసీ ప్రజా ప్రతినిధిని గెలిపించుకుంటే సదరు ప్రజా ప్రతినిధులు మన గొంతు విని పించకుండా రెడ్డి, రావుల ప్రభుత్వంలో తల ఊపే పావులుగా మారారని ఆరోపించారు. ఏజెన్సీలో స్వయం పాలన మన హక్కని కానీ మనం మన ఉనికినే కోల్పోతున్నామని దీనికి కారణం మనం, మన ఇసుక ర్యాంపులలో పెట్టుబడి అంటూ వచ్చే బడాబాబులకు, వారిచ్చే కొద్దిపాటి పైసలకు తలొగ్గడమేనని పేర్కొన్నారు. మనమే ర్యాంపులు నడపాలని నిర్ణయించుకుంటే దానికి ప్రభుత్వాలు స్థానిక ఐటిడిఏ ద్వారా నిధులు మంజూరు చేయాలని అది మన హక్కు వారి బాధ్యత అని గుర్తు చేశారు. ఇప్పటికి మించిపోయింది ఏమి లేదని ప్రతి ఒక్కరు మేల్కోవాలని ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. లేదంటే ఈ ఏజెన్సీ ప్రాంతంలో ఒకప్పుడు ఆదివాసీ చట్టాలు ఉండేవని చెప్పుకునే రోజులు వస్తాయని పేర్కొన్నారు.

## భద్రాచలంలో టిడబ్ల్యూజేఎఫ్ తృతీయ జిల్లా మహాసభలు

- రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి



**చర్ల, జూన్ 13, ప్రజాజ్యోతి :** జూలై 12,13 తేదీలలో భద్రాచలం పట్టణంలో టిడబ్ల్యూజేఎఫ్ తృతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ కర్ర అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చర్ల మండల కేంద్రంలో జరిగిన తృతీయ మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే తృతీయ మహాసభల సందర్భంగా 12వ తేదీన జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక జర్నలిస్ట్ యూనియన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి జర్నలిస్టులకు అండగా నిలిచి జర్నలిస్టుల హక్కులను సాధించిందన్నారు. భద్రాచలంలో ఘనంగా నిర్వహించనున్న తృతీయ మహాసభల విజయవంతానికి యూనియన్ సభ్యులతో పాటు, ప్రతి ఒక్కరు తమ వంతుగా సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, కోశాధికారి దొడ్డి హరినాధ వర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్

**ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ శానిటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గర్ల్స్ హై స్కూల్, చింతచెట్ల బడులను సందర్శించి పిచ్చి మొక్కలను సిబ్బందితో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య, జవాన్ ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

